సోమవారం 13-5-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 333, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD



మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com


# ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

**తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ పోరు • పెద్ద ఎత్తున స్వస్థలాలకు చేరిన ఓటర్లు • భారీగా పోలీసు బలగాల మోహరింపు**

**ముందడుగు తెలంగాణ:**

తెలుగు రాష్ట్రాల్లో సోమవారం జరిగే ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఎక్కడెక్కడి నుంచో ప్రజలు పెద్ద ఎత్తున తమ స్వస్థలాలకు వచ్చారు. ఏపీ ప్రభుత్వం సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతుండగా.. తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు




పోలింగ్ నిర్వహించనున్నారు.

### ఆంధ్రప్రదేశ్

ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలకు 2,387 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది పోటీ చేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తంగా 4.14కోట్ల మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 2.02 కోట్ల మంది పురుషులు కాగా.. 2.1 కోట్ల మంది మహిళలు, 3,421 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. 68,185 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో మొత్తంగా 1.06లక్షల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. వీరిలో 3, 500 మంది కర్ణాటక పోలీసులు, 4500 మంది తమిళనాడు పోలీసులు, 1,614 మంది ఎక్స్‌సర్వీస్‌మెన్, 246 మంది విశ్రాంత పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

### తెలంగాణ

తెలంగాణలో 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుండగా.. 625 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. రాష్ట్రంలో మొత్తంగా 3.31కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 35,356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత కోసం 73 వేల మందికిపైగా పోలీసు బలగాలను మోహరించారు.

# 14వ తేదీన మోడీ నామినేషన్

- భారీ రోడ్‌షో సహా పలు ప్రచార కార్యక్రమాలు
- అమిత్ షా పర్యవేక్షణలో నామినేషన్ దాఖలు



**ముందడుగు జాతీయం:**

అమిత్ షా పర్యవేక్షణలో ప్రధాని నరేంద్ర మోడీ వారణాసిలో 14వ తేదీన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఈ ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షిస్తున్నారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి అక్కడే ఉండి పనులను చక్కబెడుతున్నారు. కాశీ విశ్వనాథుడు, కాలభైరవ ఆలయాలను కూడా ప్రధాని సందర్శించే అవకాశాలున్నాయి. బనారస్ హిందూ యూనివర్శిటీ నుంచి కాశీ విశ్వనాథుడి ఆలయం వరకు నిర్వహించనున్న ఐదు కిలోమీటర్ల రోడ్‌షో సుమారు నాలుగు గంటలపాటు మిగతా 2లో



# కాంగ్రెస్ నేతల హెలికాప్టర్లే తనిఖీ చేస్తున్నారు

- ఇప్పటివరకు తనిఖీల వీడియోలు విడుదల చెయ్యాలి
- తనిఖీలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలి

**ముందడుగు జాతీయం:**

బిహార్‌లోని సమస్తిపుర్‌లో కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే హెలికాప్టర్‌ను అధికారులు తనిఖీ చేశారని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ముజఫర్‌పుర్, సమస్తిపుర్‌లలో ఏర్పాటు చేసిన ప్రచార సభల్లో ఖర్గే ఇటీవల పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హెలికాప్టర్‌నూ కేరళలో ఎన్నికల అధికారులు ఇటీవల తనిఖీ చేశారని ఆ పార్టీ నేత రాజేశ్ రాథోడ్ పేర్కొన్నారు. మిగతా 2లో




## 100 ఓట్లలో నోటాకు 99 వచ్చినా లాభం లేదు

వివరాలు 3లో



## మహిళలు రెడ్ లిప్‌స్టిక్ వాడితే జైలుకే

వివరాలు 3లో



## మన ఓటును ఎవరో వేస్తే ఏం చెయ్యాలి

వివరాలు 4లో

ముందడుగు
సోమవారం, 13-5-2024, హైదరాబాద్

# 14వ తేదీన మోడీ నామినేషన్

**మొదటిపేజీ తరువాయి**

జరగనుంది. అదే రోజు ఎన్‌డీఏ నేతల సమావేశంలో ఆయన పాల్గొననున్నట్లు తెలుస్తోంది.

గతంలో నామినేషన్ దాఖలు చేసిన వివరాల ప్రకారం.. మోడీకి ప్రస్తుతం 73 ఏళ్లు. 2024 ఎన్నికల ప్రచారంలో నిత్యం వేల కిలోమీటర్లు ప్రయాణిస్తూ..సగటున మూడు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆదివారం పశ్చిమ బెంగాల్‌లో నాలుగు ర్యాలీల్లో పాల్గొని.. అనంతరం పట్నా వెళ్లి అక్కడ రోడ్‌షో నిర్వహించనున్నారు. ఇక సోమవారం పట్నాలోనే మూడు ర్యాలీలను పూర్తిచేసుకొని వారణాసి చేరుకుంటారు. అక్కడ మరికొన్ని ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు. మే చివరి నాటికి మోదీ మొత్తం 180 190 రోడ్‌షోలు, ర్యాలీలు, సభల్లో పాల్గొన్నట్లవుతుంది.

# తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు

**ముందడుగు తెలంగాణ:**

తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగు రోజులు తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వానలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది.

మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. బుధ, గురువారాల్లోనూ పలు జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటన



# కాంగ్రెస్ నేతల హెలికాప్టర్లే తనిఖీ చేస్తున్నారు

**మొదటిపేజీ తరువాయి**

తాజాగా పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చాపర్‌లో సోదాలు చేశారన్నారు. బిహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ స్వయంగా ఈ తనిఖీల్లో పాల్గొన్నారన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతల హెలికాప్టర్లలో చేస్తున్న సోదాలు సాధారణమైనవేనా? ఇటువంటివి ఎన్‌డీఏ కూటమిలోని అగ్రనేతలకూ చేస్తున్నారా? అనే విషయంపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని కోరారు.

తనిఖీలకు సంబంధించి రికార్డులను ప్రజలముందు ఉంచాలని.. లేదంటే విపక్ష నేతలను అడ్డుకునే లక్ష్యంతో ఇవి చేస్తున్నట్లు అర్థం వస్తుందని కాంగ్రెస్ నేత పేర్కొన్నారు. ఇప్పటి వరకు తనిఖీలు చేసిన నేతలందరి వీడియోలనూ విడుదల చేయాలని అన్నారు. మరోవైపు, ఎన్నికల ప్రచారంలో భాగంగా తమిళనాడులోని నీలగిరిలో ఇటీవల రాహుల్ గాంధీ ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో నీలగిరిలో ల్యాండ్ అయిన హెలికాప్టర్‌ను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. అనంతరం అందులో ఎలాంటి నగదు, వస్తువులు లభించలేదని అధికారులు వెల్లడించారు.



# బైకుపై ప్రేమ జంట రొమాంటిక్ స్టంట్స్..

## రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని చలానా వేసిన ఎస్పీ

**ముందడుగు ఛత్తీస్‌గఢ్:**

ఒక ప్రేమ జంట బైకుపై రొమాంటిక్ స్టంట్స్ చేస్తూ విహారయాత్రకు వెళ్తోంది. ఆ సమయంలో జిల్లా ఎస్పీ అదే మార్గంలో తన కారులో వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రేమ జంట బైకు మీద రొమాంటిక్ స్టంట్స్ చేయడాన్ని ఆయన గమనించారు. వెంటనే తన మొబైల్ ఫోన్‌లో ఆ ప్రేమ జంట రొమాంటిక్ స్టంట్స్‌ను వీడియో తీశాడు. అనంతరం వాళ్లను అడ్డగించి చలానా వేశాడు. అనంతరం బైకుపై ఇలాంటి స్టంట్స్ వేయవద్దని హెచ్చరించి పంపాడు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం జాష్‌పూర్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. జాష్‌పూర్ జిల్లా ఎస్పీ శశిమోహన్ సింగ్ ఓ పనిమీద కుంకురికి వెళ్లి తిరిగి జాష్‌పూర్‌కు వస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ప్రేమ జంట బైకుపై రొమాంటిక్స్ స్టంట్స్ చేస్తూ ఆయన కంటబడింది. వినయ్ అనే యువకుడు బైకు నడుపుతుండగా.. సుహానా అనే యువతి పెట్రోల్ ట్యాంకుపై వినయ్ వైపు ముఖం చేసి, అతని భుజంపై తల వాల్చి కూర్చుంది. ఈ రొమాంటిక్ స్టంట్‌స్‌ను ఎస్పీ తన మొబైల్ ఫోన్‌లో బంధించారు. అనంతరం వాళ్లను అడ్డగించి చలానా వేశారు. మరోసారి ఇలాంటి స్టంట్స్ చేయవద్దని హెచ్చరించి పంపారు.



# ఓటు అవహగానతో పాటు అన్నదానం

**ముందడుగు హైదరాబాద్:**

పార్లమెంట్ ఎలక్షన్స్ జరుగుతున్న సందర్భంగా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాదచారులు, వాహనదారులు, కండెక్టర్లు, డ్రైవర్లకు బట్టర్ మిల్క్ అందజేస్తూ అమూల్యమైన ఓటు గురించి అవహగాహన కలిపించారు. నగరంలో ఫుట్ పాత్ల మీద జీవనం సాగిస్తున అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల వారికి 252వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్, ఓ.పావని, సభ్యులు కుషికోమాల్, మానస, అఖిల్, శుభం తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే వాడు ఎలా ఉండాలో చెప్పిన కృతి

1-నేనొక్కడినే- ఆదిపురుష్ లాంటి భారీ చిత్రాల్లో నటించింది కృతి సనోన్. మహేష్- ప్రభాస్ - నాగచైతన్య (దోచేయ్) లాంటి స్టార్ల సరసన నటించింది. కానీ టాలీవుడ్ సినిమాలేవీ తనకు కలిసి రాలేదు. కానీ హిందీలో వరుస విజయాలు అందుకుని ప్రస్తుతం అక్కడ ప్రామిస్సింగ్ నటిగా ఓ వెలుగు వెలుగుతోంది. మరోవైపు కృతి వ్యక్తిగత జీవితం.. ప్రేమాయణాలు హాట్ టాపిక్ గా మారాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో కృతి సనన్ లండన్‌లోని వ్యాపారవేత్త కబీర్ బహియాతో జంటగా షికార్ చేస్తున్న ఫోటో ఒకటి అంతర్జాలంలో వైరల్ అయింది. ఈ ఫోటో లీక్ తో కృతి డేటింగ్ పై ఊహాగానాలు మొదలయ్యాయి. ఆ ఫోటోలో ఉన్నది తానేనని కృతి అంగీకరించనప్పటికీ ఇటీవల ఆదర్శ భాగస్వామి ఎలా ఉండాలనే దానిపైనా ముచ్చటించి ఆశ్చర్యపరిచింది. తన ఆదర్శ భాగస్వామి తనను నవ్వించే వ్యక్తిగా ఉండాలని.. నిజాయితీపరుడై ఉండాలని అంది. తాజా ఇంటర్వ్యూలో కృతి తన ఆదర్శ భాగస్వామిలో ఎలాంటి లక్షణాలు ఉండాలో వెల్లడించింది. కాబోయేవాడి గుణగణాలు ఎలా ఉండాలో వర్ణించింది. వాటన్నింటికీ అబ్బాయి సరిపోతాడా లేదా అనేది నాకు తెలియదు.. కానీ ఇలా ఉండాలి అంటూ చిట్టా విప్పింది. ఆపై కృతి చాలా సరదాగా నవ్వేసింది. అయితే ఎవరిపైనా ఒత్తిడి చేయనని అంది. "నాకు ఇది కావాలి.. అది కావాలి అని అడగను. నిజానికి ఇలాంటి కోరికలతోనే మనం చాలా ఒత్తిడికి లోనవుతున్నాము. మనకు కావలసినది.. నిజానికి భిన్నంగా ఉండవచ్చు. నాకు అలాంటి వ్యక్తి కావాలని అనిపించవచ్చు.. కానీ వాస్తవానికి నాకు అతడి నుంచి అవసరమైనది సింప్లిసిటీ... నిజాయితీ.. నన్ను నవ్వించగలగాలి.. నన్ను నా పనిని గౌరవించే వారితో గంటల తరబడి మాట్లాడగలను.. ఇలాంటివి గ్రహించాలని నేను భావిస్తున్నాను. ఎవరైనా నాతో సరిపోలాలని నేను అనుకోను.. కానీ మరింత ముఖ్యమైన విషయం.. అతడు కచ్చితంగా సురక్షితంగా చూసుకునేవాడై ఉండాలి! అని కృతి కాబోయేవాడిలో ఉండాల్సిన క్వాలిటీస్ గురించి మాట్లాడింది.



ముందడుగు
సోమవారం,
13-5-2024,
హైదరాబాద్

# 100 ఓట్లలో నోటాకు 99 వచ్చినా లాభం లేదు

## ఒక్క ఓటు వచ్చిన అభ్యర్థినే విజేతగా ప్రకటిస్తారు

**ముందడుగు జాతీయం:**



పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఎవరు నచ్చకపోతే నోటాకు వేయాలనే ఆప్షన్ ఉంది. మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి చివరి క్షణంలో నామినేషన్ ఉపసంహరించుకుని, భాజపాలో చేరిపోవడంతో హస్తం పార్టీ పోటీలో లేకుండా పోయింది. దీంతో పోటీలో ఉన్న వారెవరికీ మద్దతు ప్రకటించకుండా.. 'నోటా' కు ఓటెయాలని చెపుతున్నారు. ఎన్నికల ఫలితాలపై 'నోటా' ప్రభావం నామమాత్రమేనని మాజీ సీఈసీ ఓపీ రావత్ తెలిపారు. ఒకవేళ దీనికి 50 శాతానికిపైగా ఓట్లు వస్తే మాత్రం.. ఎన్నికల ఫలితాలపై దాని ప్రభావం పడేలా చర్యలు తీసుకోవడంపై ఆలోచించాల్సి ఉంటుందన్నారు.

''ప్రస్తుత పరిస్థితుల్లో 'నోటా'కు నామమాత్రపు ప్రాముఖ్యమే ఉంది. ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపదు. ఒక స్థానంలో 100 ఓట్లలో నోటాకు 99, అభ్యర్థికి ఒక ఓటు వచ్చినా.. అభ్యర్థే విజేతగా నిలుస్తారు. ఒకవేళ నోటాకు 50 శాతానికిపైగా ఓట్లు వస్తే.. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను తాము అర్హులుగా పరిగణించడం లేదని ఓటర్లు చాటుతున్నట్లే. దీంతో పార్లమెంటు, ఎన్నికల కమిషన్‌పై ఒత్తిడి పెరుగుతుంది. ఎన్నికల ఫలితాలపై ఈ ఓట్లను ప్రభావితం చేయడానికి చట్టాలను మార్చడం గురించి వారు ఆలోచించాల్సి ఉంటుంది'' అని ఓపీ రావత్ తెలిపారు. 2019 ఎన్నికల్లో ఇండౌర్‌లో 5045 ఈ ఓట్లు నమోదయ్యాయి.

భారత్‌లో 2013 వరకు అభ్యర్థులు నచ్చకున్నా, సరైనవారు పోటీలో లేరని భావించినా.. ఎవరికో ఒకరికి ఓటేయాల్సిన పరిస్థితి ఉండేది. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి.. 2013లో 'నోటా'ను ప్రవేశపెట్టారు. ఆ ఏడాది దిల్లీ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా దీనిని అమలు చేశారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో దీనికి సగటున రెండు శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. 2019 ఎన్నికల్లో బిహార్‌లోని గోపాల్‌గంజ్‌లో ఏకంగా 51,660 మంది దీనికి ఓటేశారు. పోలైన మొత్తం ఓట్లలో ఇవి ఐదు శాతంతో సమానం.

# మహిళలు రెడ్ లిప్‌స్టిక్ వాడితే జైలుకే

- యువతులు అందంగా కనిపిస్తారనే నిషేధించారు
- ఉత్తర కొరియా దేశాధినేత కొత్త రూల్

**ముందడుగు జాతీయం**

ఉత్తర కొరియా దేశాధినేత కిమ్ జాంగ్ ఉన్ అమలు చేసే ప్రతి రూల్ చాలా వింతగా అనిపిస్తుంది. ఇప్పుడు ప్రజలపై కొత్త రకం నియమ నిబంధనలు విధిస్తారు. వాటిని పాటించలేక ప్రజలు నరకం అనుభవిస్తుంటారు. వేసుకునే దుస్తుల నుంచి హెయిర్ స్టైల్ వరకు ఈ దేశంలో అనేక కఠినమైన రూల్స్ అమల్లో ఉన్నాయి. ఇప్పటికే నార్త్ కొరియా అనేక పాపులర్ ఫ్యాషన్ బ్రాండ్లు, కాస్మెటిక్స్ ప్రొడక్ట్‌స్‌ను బ్యాన్ చేసింది. అలాగే మహిళలు రెడ్ కలర్ లిప్‌స్టిక్ వాడకుండా నిషేధం విధించింది. సాధారణంగా ఎర్రటి పెదవులతో అందంగా కనిపించాలని మగువలకు ఉంటుంది. కానీ ఉత్తర కొరియా మహిళలకు ఆ కల కలగానే మిగిలిపోతుంది. ఈ నియమాన్ని బ్రేక్ చేస్తే కిమ్ విధించే దారుణమైన శిక్షలకు బలి కావాల్సిందే.

### ఎందుకు బ్యాన్ చేశారు?

ఉత్తర కొరియా డిక్టేటర్ కిమ్ జోంగ్ ఉన్ రెడ్ లిప్‌స్టిక్ మంచిది కాదని భావిస్తారు. అందుకే ఆ దేశంలో దాన్ని బ్యాన్ చేశారు. రెడ్ కలర్ స్వేచ్ఛను సూచిస్తుందని, రెడ్ లిప్‌స్టిక్ వాడే మహిళలు చాలా అందంగా కనిపిస్తారనేది కిమ్ అభిప్రాయం. అయితే స్వేచ్ఛ, మహిళల టెంప్టేషన్ రెండూ



దేశానికి మంచివి కావని భావించిన కిమ్, ఎరుపు రంగు లిప్‌స్టిక్‌ను తమ దేశంలో బ్యాన్ చేశారు. సంప్రదాయ, నైతిక విలువలను కాపాడటానికి ఈ నిషేధం అవసరం అని ఆ దేశం నమ్ముతోంది. మహిళలు పొరపాటున రెడ్ లిప్‌స్టిక్ అప్లై చేసుకుంటే కఠినమైన శిక్షలు, భారీ పెనాల్టీలు విధిస్తారు.

### రూల్స్ బ్రేక్ చేస్తే?

ఉత్తర కొరియా మహిళలు చాలా సింపుల్ మేకప్ మాత్రమే వేసుకునే అవకాశం ఉంది. ఈ దేశం మిగతా ప్రపంచంతో సంబంధం లేకుండా ప్రజల వస్త్రధారణ, ప్రవర్తనలపై ఇప్పటికీ పాత కాలపు ఆలోచనలను ఫాలో అవుతోంది. అక్కడి ప్రభుత్వం మహిళల మేకప్ చెక్ చేయడానికి ప్రత్యేకంగా వర్కర్‌స్‌ను నియమించింది. ప్రతి ఒక్కరూ ఫ్యాషన్ రూల్స్ పాటించేలా చూడటం వీరి బాధ్యత. ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే పెద్ద ఇబ్బందుల్లో పడతారు. ప్రభుత్వం ప్రతి సిటిజన్ బాధ్యతగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇతర దేశాల ఫ్యాషన్ స్టైల్స్ వల్ల దేశ ప్రజలు ఇన్‌ఫ్లుయెన్స్ కాకుండా జాగ్రత్త పడుతుంది.

### హెయిర్ స్టైల్స్ పై కూడా..

ఉత్తర కొరియాలో హెయిర్ స్టైల్స్‌పై కూడా కఠినమైన నియమాలు ఉన్నాయి. మహిళలకు పొడవాటి జుట్టు ఉండకూడదు లేదా డిఫరెంట్ స్టైల్స్ ఎంచుకోకూడదు. షార్ట్ హెయిర్‌తో మాత్రమే ఉండాలి. జుట్టును శుభ్రంగా, చక్కగా మెయింటెన్ చేయాలి. హెయిర్ కలర్స్ వేసుకోవడం కూడా ఇక్కడ ఒక పెద్ద నేరం. కిమ్ కొన్ని హెయిర్ స్టైల్స్‌కు మాత్రమే ఓకే చెప్పారు. పురుషులు 10, మహిళలు 18 హెయిర్ స్టైల్స్‌లో నచ్చిన దాన్ని ఎంచుకోవచ్చని కిమ్ ప్రకటించారు. ప్రజలు తప్పనిసరిగా ఈ హెయిర్ రూల్స్ పాటించాలి. లేదంటే శిక్ష అనుభవించక తప్పదు.

# రైతులు ఆందోళన చెందవద్దు

## తడిచిన ధాన్యాన్ని కూడా కొంటాం • అధికారులకు సిఎం ఆదేశాలు జారీ

**ముందడుగు హైదరాబాద్:**



తెలంగాణల రాష్ట్రంలో రాగల ఐదు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోతే రైతులు ఆందోళన చెందవద్దని, ఆ ధాన్యం కూడా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాల్లో గాలివాన, పిడుగులు పడిన వివరాలపై సీఎం ఆరా తీశారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలో పిడుగులు పడి ఇద్దరు మృతి చెందిన ఘటనపై విచారం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామంలో పిడుగుపాటుతో గాయపడిన ఐదుగురికి వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు.





# పంది కిడ్నీ మార్పిడి చేసుకున్న వ్యక్తి మృతి

## మృతికి గల కారణాలు మాత్రం తెలియలేదు

**ముందడుగు జాతీయం**

రెండు నెలల క్రితం మసాచుసెట్స్ జనరల్ ఆసుపత్రి వైద్యులు ప్రపంచంలోనే తొలిసారిగా అవయవ మార్పిడిలో భాగంగా పంది కిడ్నీతో ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకొని చరిత్ర సృష్టించిన 62 ఏళ్ల రిచర్డ్ స్లేమాన్ మరణించారు. స్లేమాన్‌కు జన్యు మార్పిడి చేసిన పంది కిడ్నీని విజయవంతంగా అమర్చారు. అది సక్రమంగా పని చేస్తుండడంతో రెండు వారాల అనంతరం డిశ్చార్జ్ చేశారు. ఆ తర్వాత రెండు నెలల పాటు అతడికి ఎటువంటి ఆరోగ్య సమస్యలూ తలెత్తలేదు. ఈ నేపథ్యంలో రిచర్డ్ ఆకస్మిక మరణానికి శస్త్ర చికిత్సకు సంబంధం లేదని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ''రిచర్డ్ స్లేమాన్ మరణించడం పట్ల జనరల్ ట్రాన్స్‌ప్లాంట్ బృందం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఇటీవల అతడికి చేసిన అవయవ మార్పిడి మూలంగా ఈ ఘటన జరగలేదని పరీక్షల్లో తేలింది. అయితే.. అతడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉన్నాయి''అని వైద్య వర్గాలు పేర్కొన్నాయి.

ముందడుగు
సోమవారం, 13-5-2024, హైదరాబాద్

# రాబోయే తరం కోసమైనా ఓటెయ్యండి

## యూత్ ఫర్ యాంటీ కరప్షన్ అవగాహన




**హైదరాబాద్:** ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, మనిషిగా ఓటు వేయడం నీ బాధ్యత.. మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం ఓటు హక్కు వినియోగించుకోవాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఖైరతాబాద్ చౌరస్తాలో ప్ల కార్డ్స్ పట్టుకొని అవగాహన కల్పించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ పౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. నగరాలలోనే రోజురోజుకు ఓటింగ్ శాతం తగ్గిపోతుందని, చదువుకున్నవారే ఓటు హక్కును వినియోగించుకొవడం లేదని వారు అన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే అవకాశం వస్తుందన్నారు. పోలింగ్ రోజు ఒక పిక్నిక్ రోజుగా భావించకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయడమే కాకుండా, మీ చుట్టు ప్రక్కల వారికి కూడా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని రాజేంద్ర అన్నారు. గ్రామాల్లో వృద్దులు కూడా తపనతో ఓటు వేసేందుకు ముందుకు వేస్తున్నారని, కాని పెద్ద, పెద్ద నగరాల్లో అన్ని తెలిసి చదువుకున్న వారే ఓటు వేయకపోవడం బాదకరమన్నారు. అందుకే రాబోయే తరం కోసమైనా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యదర్శులు కొన్నె దేవేందర్, కొమటి రమేశ్ బాబు, మారియా అంతోని, నరేశ్, శ్రీలేఖ, అద్వైత తదితరులు పాల్గొన్నారు

# మన ఓటును ఎవరో వేస్తే ఏం చెయ్యాలి

- ఈసీ నిబంధనల్లో ఏముంది
- టెండర్ ఓటు ఏలా వేయాలి



**ముందడుగు ప్రత్యేకం:** ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో పేరు మిస్ అవ్వడం, మరికొందరు ఇతరుల పేరుతో దొంగ ఓట్లు వేయడం జరుగుతూ ఉంటుంది. ఓటరు లిస్ట్‌లో పేరు లేకపోతే చాలా మంది నిరాశ చెందుతారు.

### ఈసీ నిబంధనల్లో

ఇలా తమ ఓటును వేరొకొరు దొంగ ఓటు వేస్తే ఏం చేయాలో చాలా మందికి తెలియదు. అటువంటి సమయంలో కంగారు పడాల్సిన అవసరం లేదు. వేరే వాళ్లు మీ ఓటును వేసిన మీ ఓటును వినియోగించుకోవచ్చు. సెక్షన్ 49(పి) దీనికి ఒక పరిష్కారం ఉంది. భారత ఎన్నికల సంఘం (ఈసీ) 1961లో సెక్షన్ 49(పి)ను అమల్లోకి తెచ్చింది. 1961లో ఎన్నికల సంఘం ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా ఉండేలా చర్యలు తీసుకునేందుకు ఈ సెక్షన్ దోహదపడుతుంది.

### ప్రిసైడింగ్ అధికారిని కలవాలి

ముందుగా మీరు ఏం చేయాలంటే.. పోలింగ్ స్టేషన్ ప్రిసైడింగ్ అధికారిని కలుసుకోవాలి. అక్కడ ఆ అధికారి అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు, పోలింగ్ బూత్ స్లిప్‌లను రుజువుగా చూపించాల్సి ఉంటుంది. ఆ అధికారి మీ సమాధానాలతో సంతృప్తి చెందితే, ీరు ఓటు వేయడానికి అనుమతిస్తారు.

### టెండర్ ఓటు ఏలా వేయాలి

**ఇటువంటి సందర్భంలో మీరు ఓటును ఈవీఎంల ద్వారా వేయలేరు. ఈ రకమైన ఓటును టెండర్ ఓటు అంటారు. దీని కోసం, ఓటర్లకు బ్యాలెట్ పేపర్ ఇవ్వబడుతుంది. బ్యాలెట్ పేపర్ పై మాత్రమే ఓటు వేసే అనుమతి ఇస్తారు. అయితే ఈ ఓట్లను లెక్కించరన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఇద్దరు అభ్యర్థులకు సమానంగా ఓట్లు వస్తే.. టెండర్ ఓట్ల సహాయంతో గెలిచిన అభ్యర్థిని ప్రకటిస్తారు. నిజానికి ఎన్నికల్లో 49(పి)ని వినియోగించుకున్న వారు చాలా తక్కువ. చాలా ప్రాంతాల్లో 49(పి) గురించి ఎక్కువగా తెలియకపోవడమే ఇందుకు కారణం. అందుకే ఎలక్షన్ అధికారులే చొరవ తీసుకుని అందరికి అవగాహన కల్పించాలి. ఇలా ఎవరైనా మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తే ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేయవచ్చు.**

# ఓటు వెయ్యకపోతే 50 డాలర్ల ఫైన్ చెల్లించాలి

## ఓటింగులో పాల్గొనకపోతే కారణం చెప్పాలి ▪ ఓటర్ల సౌకర్యార్థం పలు రకాల సేవలు ▪ సింగపూర్‌లో ఓటు ప్రతి పౌరుడి బాధ్యత

**ముందడుగు ప్రత్యేకం:** సింగపూర్‌లో ప్రతి పౌరుడు తప్పకుండా ఓటు వెయ్యాలి. ఓటు వెయ్యకపోతే చర్యలు కఠినంగా ఉంటాయి. ప్రభుత్వ ఎంపిక బాధ్యతలో తప్పించుకొనేవారిని అక్కడి చట్టాలు తేలిగ్గా వదిలిపెట్టవు. అలాగని ప్రజలు ఏదో బలవంతం మీద ఓటు వేసినట్లు ఉండనీయవు. ఓటర్ల సౌకర్యార్థం పలు రకాల సేవలను అందుబాటులోకి తెచ్చాయి. పోలింగ్ శాతాన్ని వీలైనంత పెంచేందుకు వీలుగా సరళీకరించాయి. ఫలితంగా 2023 అధ్యక్ష ఎన్నికల్లో 93.55శాతం పోలింగ్ నమోదైంది.

### సింగపుర్ ఓటింగ్ ప్రక్రియ

సింగపూర్‌లో 21 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్క పౌరుడు ఓటు వేయడానికి అర్హులు. ఇక్కడ ప్రజలకు క్యూలతో ఇబ్బందిలేకుండా పోలింగ్ స్టేషన్ల సంఖ్యను గణనీయంగా పెంచారు. 2023 అధ్యక్ష ఎన్నికల్లో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కూడా ఓటు వేసేందుకు వీలుగా దేశవ్యాప్తంగా దాదాపు 30 వైద్యశాలల వద్ద పోలింగ్ స్టేషన్లను ఉంచారు. ఈ దేశంలో పోలింగ్ బూత్‌ల్లో గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. మన బూత్ ఉన్న ప్రాంతం పిన్‌కోడ్‌ను వినియోగించి.. అక్కడ క్యూ ఎంత దూరం వరకు ఉందో తెలుసుకోవచ్చు.



సాధారణంగా బ్యాలెట్ పేపర్‌పై గతంలో పెన్ను వాడొచ్చు. ఇప్పుడు అది మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా ఒక ఎక్స్ మార్కు స్టాంప్‌ను తీసుకొచ్చారు. సీనియర్ సిటిజన్లను తన గమ్యస్థానాలకు చేర్చేందుకు వీలుగా ప్రత్యేక డ్రాప్‌ఆఫ్ వాహనాలను ఏర్పాటుచేస్తారు. పోలింగ్ స్టేషన్లలో వీల్‌ఛైర్ సేవలు ఉంటాయి. ముసలి వారి బదులు వారి కేర్ రివర్స్ లైన్లలో నిలబడవచ్చు. బ్యాలెట్ పత్రంపై గుర్తులను సరిగ్గా గుర్తించలేని వారికి సాయం చేసేందుకు సిబ్బంది ఉంటారు. వారే ముసలివారు కోరినచోట మార్క్ వేసేందుకు సాయం చేస్తారు.

### పోలింగ్‌లో పాల్గొనకపోతే చర్యలు..

సింగపూర్‌లో ఓటు వేయకపోతే చర్యలు కూడా చాలా వేగంగా, కఠినంగా ఉంటాయి. ఎవరైనా అర్హులైన ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనకపోతే వారి జాబితాను రిటర్నింగ్ ఆఫీసర్లు తయారుచేస్తారు. దానిని రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు పంపుతారు. సదరు ఓటర్ల పేర్లను వారి డివిజన్ల జాబితాలో తొలగిస్తారు. ఫలితంగా ఆ ఓటరు మరే ఎన్నికకు సంబంధించిన పోలింగ్‌లో పాల్గొనలేడు. అంతేకాదు.. దేశ అధ్యక్ష, పార్లమెంటరీ పోటీలో నిలబడలేడు. ఎవరైనా ఓటు హక్కును పునరుద్ధరించుకోవాలంటే సింగాపాస్‌ను వాడి లేదా కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రార్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఓటు వేయలేకపోవడానికి సహేతుక కారణం వెల్లడించాయి. సహేతుక కారణం లేకపోతే మాత్రం 50 డాలర్ల ఫైన్ చెల్లించాల్సి ఉంటుంది.